మహిషాసురమర్దినిగా దుర్గామాత

దిల్‌సుఖ్‌నగర్/ఎల్‌బీనగర్, జోన్ బృందం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి వేడుకలు 10వ రోజు దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బీనగర్, నాగోల్, చంపాపేట, సైదాబాద్ తదితర ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. గురువారం దుర్గామాత మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.


మాతామైదానంలో నిర్వహించిన చండీ హోమంలో ఆలయ కమిటీ సభ్యులు అశోక్ కుమార్, బద్దం సమరసింహారెడ్డి దంపతులు


మన్సూరాబాద్ శ్రీసాయినగర్‌కాలనీలోని దుర్గాదేవి ఆలయ మండపం వద్ద హోమం చేస్తున్న ఆలయ చైర్మన్ పోచబోయిన గణేష్‌యాదవ్, భక్తులు


నాగోల్ శివపురికాలనీలోని కాశీవిశ్వేశ్వర విశాలాక్షి ఆలయంలో చండీ హోమం నిర్వహిస్తున్న శ్రీశైవ మహాపీఠం పీఠాధిపతులు, పాలకమండలి సభ్యులు


కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ దేవస్థానంలోని దుర్గామాత ఆలయంలో పూజలు చేస్తున్న ఈవో ఎన్.లావణ్య, ధర్మకర్తలు రవీందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు


అల్కాపురికాలనీలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్‌రెడ్డి, మహిళా మండలి ప్రతినిధులు


వాసవీకాలనీలో అష్టలక్ష్మి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో మహిళా మండలి ప్రతినిధులు

హనుమాన్ ఆలయానికి బారికేడ్లు వితరణ

చంపాపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని శ్రీ హనుమాన్ దేవస్థానానికి బుధవారం భారతీ సిమెంట్స్ జనరల్ మేనేజర్ టి.కొండల్‌రెడ్డి 5గొడుగులు, గోడ గడియారం, 12బారికేడ్లను ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణరెడ్డి, ధర్మకర్తల చేతుల మీదుగా సిబ్బందికి అందజేశారు. దాతలు శ్రీ ధ్యానాంజనేయస్వామి దర్శించుకున్న అనతరం వేద పండితులు, అర్చకులు వారికి వేదాశీర్వచనం అందించి స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఎనుముల రవీందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, తోకటి కిరణ్‌కుమార్, కొంద్ర సంతోష్‌కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు నగదు రహిత టికెట్ కౌంటర్ ప్రారంభం

శ్రీ హనుమాన్ దేవస్థానంలో గురువారం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ కమిషనర్ ఆదేశానుసారం భక్తుల సౌకర్యార్థం నగదు రహిత టికెట్ కౌంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు ఆలయ ఈవో ఎన్.లావణ్య, ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణరెడ్డి, ధర్మకర్తలు తెలిపారు.

దసరా వ్యాపారం రూ.4వేల కోట్లు!

(5వ పేజీ తరువాయి)

ఉండొచ్చని ఓ బ్రాండెడ్ వస్త్ర కంపెనీ మేనేజర్ దర్యానీ అంచనా వేశారు. అయితే కొనుగోళ్లు అంతగా లేవని చిన్న వ్యాపారులు పేర్కొంటున్నారు. మాల్స్, పెద్ద షోరూమ్‌లలో భారీగా ఆఫర్లను ప్రకటించడంతో ఎక్కువ మంది అటువైపే చూశారు కానీ చిరు వ్యాపారులను పట్టించుకోలేదంటున్నారు. తమ వద్ద దాదాపు 70-80% అమ్మకాలు పడిపోయాయని స్వప్నలోక్ వద్ద షాప్ అండ్ గో నిర్వాహకుడు శ్రీకాంత్ వాపోయారు. బంగారం వ్యాపారమైతే భారీగా పడిపోయిందన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే 50%కు పైగా అమ్మకాలు పడిపోయాయని ఓ జ్యువెలర్ షాప్ నిర్వాహకుడు ఆకుల ప్రతాప్ తెలిపారు. నిత్యావసరాల పరంగా హైపర్, డిస్కౌంట్ స్టోర్లలో కనిపించిన సందడి తమ వద్ద కనిపించలేదని కిరాణా వ్యాపారులు చెబుతున్నారు.

భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి వేడుకలు



నాగోల్ జనప్రియ ఎన్‌క్లేవ్‌కాలనీ పార్కులోని మండపం వద్ద అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ చింతల అరుణాసురేంద్రనాథ్ యాదవ్‌ను సన్మానిస్తున్న కాలనీ మహిళలు



అయ్యప్పస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి తదితరులు



గ్రీన్‌హిల్స్‌కాలనీలో దుర్గామాత పూజలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి



వనస్థలిపురం హుడా ఏటైప్ కాలనీలోని పోచమ్మ తల్లి ఆలయంలో మాజీ కౌన్సిలర్ భవాని, అనిత, ప్రమోద్ కుమార్, ఆనంద్‌రాజ్, శ్రీనివాస్‌రావు, వేములయ్య గౌడ్ తదితరులు



మన్సూరాబాద్‌లోని మండపం వద్ద భక్తులకు భోజనం వడ్డిస్తున్న బీఆర్ఎస్ యువనేత జక్కిడి రఘువీర్‌రెడ్డి, పీజే యాదవ్



దిల్‌సుఖ్‌నగర్‌లో శ్రీనివాస్‌గౌడ్ ప్రతిష్ఠించిన అమ్మవారి మండపం వద్ద టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చెకొలేకర్ శ్రీనివాస్, కిషన్‌సింగ్



కొత్తపేట ప్రసన్న మహాకాళీ అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ పవన్‌కుమార్ తదితరులు

ఘనంగా బతుకమ్మ సంబరాలు



ఎస్‌బీహెచ్ బీ కాలనీ బతుకమ్మ సంబరాలలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి



హరిహరపురం కాలనీలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి



లక్ష్మీనగర్ కాలనీలో జరిగిన బతుకమ్మ సంబరాల్లో హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చెకొలేకర్ లక్ష్మీశ్రీనివాస్



మాక్స్ విజన్ చౌరస్తాలోని లక్ష్మీనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ముసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి



శాలివాహననగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో చైర్మన్ దొంతుల మాణిక్‌రెడ్డి తదితరులు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి: శ్రీనివాస్‌గుప్తా

మన్సూరాబాద్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఈ ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరుప్రతిష్ఠలు తీసుకురావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా సూచించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నాగోల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలకు ఉప్పల్ జోన్ అండర్-14, 17 బాలబాలికలను ఎంపిక చేశారు.



ఎల్‌బీబీ హోమ్స్‌లో సీసీ కెమెరాలు ప్రారంభం

హయత్‌నగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ డివిజన్‌లోని అయ్యప్ప కాలనీ ఎల్‌బీబీ హోమ్స్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుడాల సంతోష్, ప్రవీన్‌కుమార్, రాజేశ్వర్, చండీకేశ్వర్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


ఎల్‌బీబీ హోమ్స్‌లో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి

గోశాలలో ఘనంగా సప్తశతి చండీహోమం

చంపాపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్ సాగర్‌రింగ్‌రోడ్‌లోని సువర్ణ భారతి గోశాలలో బుధవారం తత్త్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మశ్రీ పాశర్లపాటి బంగారయ్య శర్మ ఆధ్వర్యంలో కలశస్థాపన, సప్తశతి చండీహోమంను వేద పండితులు ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జీలు ప్రవీణ్‌కుమార్, మొహియుద్దీన్, ప్రముఖ సామాజికవేత్త టి.రమేష్‌గుప్తా, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతామూర్తి, కళ్యాణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


సప్తశతి చండీ హోమంలో పాల్గొన్న హైకోర్టు జడ్జి ప్రవీణ్‌కుమార్ తదితరులు


మల్‌రెడ్డి రంగారెడ్డి అన్న గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
ఎర్రకోల్ రవి యాదవ్
శ్రీ కోదండ రామ రియల్ ఎస్టేట్స్ కవాడిపల్లి


మా ప్రియతమ నాయకుడు, ఎమ్మెల్యే
మల్‌రెడ్డి రంగారెడ్డి అన్న గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
కోట ప్రభాకర్ రెడ్డి
సీనియర్ కాంగ్రెస్ నాయకులు
కాంగ్రెస్ కార్యకర్తలు పిగ్లీపూర్


మా ప్రియతమ నాయకుడు, ఎమ్మెల్యే
మల్‌రెడ్డి రంగారెడ్డి అన్న గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
కవాడి శ్రీనివాస్ రెడ్డి
మాజీ సర్పంచ్ బందరావిరాల
ఆంధ్రజ్యోతి


బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకుడు, ఎమ్మెల్యే
మల్‌రెడ్డి రంగారెడ్డి అన్న గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతి వార్షికోత్సవ శుభాకాంక్షలు
పసుల రాజేందర్ ముదిరాజ్


హయత్‌నగర్ పట్టణ ప్రజలకు, ముదిరాజ్ కుటుంబ సభ్యులకు
దసర మరియు దీపావళి పండుగ శుభాకాంక్షలు
ఆకిటి బాల్‌రాజ్ ముదిరాజ్
ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, హయత్‌నగర్
శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి, హయత్‌నగర్
ముదిరాజ్ సహకార సంఘం - యువజన సంఘం హయత్‌నగర్


ఆంధ్రజ్యోతి దినపత్రిక 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎల్బీనగర్, నాగోల్ ప్రజలందరికీ..
విజయదశమి
మరియు
బతుకమ్మ
శుభాకాంక్షలు
మెట్టు రవీందర్ గౌడ్
మేనేజింగ్ డైరెక్టర్, ఎస్ఎస్‌టీ రియల్టర్స్ & బిల్డర్స్
SST
Realtors & Builders
#Krushi Nagar, Aanand Nagar, Bandlaguda, Nagole, L.B.Nagar, Hyderabad


దసరా
శుభాకాంక్షలు
అంధ్రజ్యోతి దినపత్రికకు
వార్షికోత్సవ శుభాకాంక్షలు
గూడూరు అవినాష్ రెడ్డి
వంగ మధుసూదన్ రెడ్డి
కార్పొరేటర్, చంపాపేట్ డివిజన్
చంపాపేట్ డివిజన్ - ఎల్ బీ నగర్ నియోజకవర్గం


దసరా
మరియు
దీపావళి
శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతికి వార్షికోత్సవ
శుభాకాంక్షలు
షేక్ అక్బర్
మలక్‌పేట కాంగ్రెస్ ఇంచార్జి
మలక్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు


బడంగ్ పేట
మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రజలందరికీ
దసరా మరియు దీపావళి
శుభాకాంక్షలు....
(ఆంధ్రజ్యోతి కి వార్షికోత్సవ
శుభాకాంక్షలు)
బీజేపీ బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్,
మహేశ్వరం నియోజకవర్గం


బడంగ్ పేట
మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రజలందరికీ
దసరా మరియు దీపావళి
శుభాకాంక్షలు....
(ఆంధ్రజ్యోతి కి వార్షికోత్సవ
శుభాకాంక్షలు)
బీజేపీ బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్,
మహేశ్వరం నియోజకవర్గం



పీఎం కిసాన్ లింక్ పంపి రూ 1.45 లక్షలు దోపిడీ

కొత్తపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ పీఎస్ పరిధిలో ఓ వ్యక్తికి పీఎం కిసాన్ లింక్ పంపిన సైబర్ మోసగాళ్లు అతడి బ్యాంకు ఖాత నుంచి రూ.1.45 లక్షలను దోచుకున్నారు. ఎస్‌హెచ్‌ఓ వినోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మన్సూరాబాద్‌లో ఉండే కొల్లు శ్రీనివాస్‌రెడ్డి ప్రైవేటు ఉద్యోగి. సెప్టెంబరు 29న రాత్రి 11:15 గంటలకు వాట్సాప్‌లో గుర్తుతెలియని నెం. 9848770684 నుంచి పీఎం కిసాన్ లింక్ వచ్చింది. అతడు ఆ లింక్ ఓపెన్ చేయగానే ఆయన తెలంగాణ గ్రామీణ బ్యాంకుఖాతా నుంచి రూ. లక్ష, పంజాబ్ నేషనల్ బ్యాంకు ఖాతా నుంచి రూ.5 వేలు సైబర్ నేరస్థుల ఖాతాల్లోకి బదిలీ అయ్యాయి. వెంటనే అతడు సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నెం. 1930కు ఫిర్యాదు చేశాడు. బుధవారం కూడా అతడి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతా నుంచి రూ.13 వేలు పంజాబ్ నేషనల్ బ్యాంకు ఖాతా నుంచి రూ.27 వేలు ఇతర ఖాతాల్లోకి బదిలీ అయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. మొత్తం రూ 1.45 లక్షలు అతడి ఖాతాల నుంచి సైబర్ నేరస్తులు బదిలీ చేసుకున్నారు. బుధవారం అతడు ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత

మన్సూరాబాద్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపారు. బుధవారం నాగోల్ పోలీస్‌స్టేషన్ బాధితులకు ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ మాట్లాడుతూ రెండు నెలల క్రితం పోగొట్టుకున్న వారి ఫోన్లను డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్(సీ-డాట్) సహకారంతో మొత్తం 32 సెల్‌ఫోన్లను రికవరీ చేశామని తెలిపారు. ఫోన్లను రికవరీ చేయడంలో కృషి చేసిన క్రైం ఎస్‌ఐ ఎస్.నర్సింహ, కానిస్టేబుళ్లు సుభాష్, సాయిష్, శ్రీకాంత్, హిమబిందులను ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యగౌడ్ అభినందించారు ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ శివనాగప్రసాద్, సిబ్బంది. బాధితులు ఉన్నారు.



ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండండి

● వైద్యాధికారి డాక్టర్ సౌమ్య

కొత్తపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ సౌమ్య, గైనకాలజిస్టు డాక్టర్ సింధూజ సూచించారు. కొత్తపేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో వైద్యాధికారి డా.సౌమ్య ఆధ్వర్యంలో బుధవారం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ నిర్వహించారు. గైనకాలజిస్టు డా.సింధూజ మహిళల ఆరోగ్య సమస్యలను తెలుసుకుని, పరీక్షలు చేసి తగిన సూచనలు చేయడంతో పాటు మందులు అందజేశారు.



















వృద్ధాశ్రమంలో పెద్దల దినోత్సవం

సైదాబాద్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ పెద్దల దినోత్సవం సందర్భంగా బుధవారం శంకేశ్వర్ బజార్‌లోని గోల్డేజ్ వృద్ధాశ్రమంలో సిటిజన్స్ అవేర్‌నెస్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయవాది డాక్టర్ పెండోట శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గయాస్ పాషా, మానవీణ తదితరులు పాల్గొన్నారు.



